

# పని
# దాని అసలైన ఉద్దేశ్యం

”మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను
సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను”
(ఆదికాండము 2:15)

**ఆశిష్ రాయచూర్**

**ఉచిత పంపిణీకి మాత్రమే**
ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ ఔట్రీచ్, బెంగుళూరు, ఇండియా ద్వారా ముద్రించబడింది మరియు పంపిణీ చేయబడింది.
ప్రస్తుత ముద్రణ: 2025

**సంప్రదింపు సమాచారం**
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

ఫోన్: +91-80-25452617
ఇమెయిల్: **bookrequest@apcwo.org**
వెబ్‌సైట్: **apcwo.org**

ప్రత్యేకంగా సూచింపబడితే తప్పించి, అన్ని వాక్య భాగాలు పరిశుద్ధ గ్రంథము, తెలుగు పాత వెర్షన్ బైబిల్(O.V. బైబిల్) నుండి తీసుకోబడ్డాయి. కాపీరైట్ © 2016 బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా. అనుమతి ద్వారా ఉపయోగించబడింది. అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

**ఆర్థిక భాగస్వామ్యం**
ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యులు, భాగస్వాములు మరియు స్నేహితుల ఆర్థిక సహకారం ద్వారా ఈ ప్రచురణ యొక్క ఉచిత పంపిణీ సాధ్యమైంది. మీరు ఈ ఉచిత ప్రచురణ ద్వారా సంపన్నులైతే, ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత ప్రచురణల ముద్రణ మరియు పంపిణీకి సహాయం చేయడానికి ఆర్థికంగా సహకరించమని మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. దయచేసి **apcwo.org/give**ని సందర్శించండి లేదా మీ సహకారాన్ని ఎలా అందించాలో ఈ పుస్తకం వెనుక ఉన్న "**ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి**" పేజీని చూడండి. ధన్యవాదాలు!

**ఉచిత వనరులు మరియు సంబంధిత వెబ్‌సైట్‌లు**
**ప్రసంగాలు:** apcwo.org/sermons | **పుస్తకాలు:** apcwo.org/books
**చర్చి యాప్:** apcwo.org/app | **బైబిల్ కళాశాల:** apcbiblecollege.org
**ఇ-లెర్నింగ్:** apcbiblecollege.org/elearn | **కౌన్సెలింగ్:** chrysalislife.org
**సంగీతం:** apcmusic.org | **పరిచారకుల సహవాసం:** pamfi.org
**ఎ.పి.సి వరల్డ్ మిషన్స్:** apcworldmissions.org

(Telugu - Work—Its Original Design)

# పని
# దాని అసలైన ఉద్దేశ్యం

"మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను
సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను"
(ఆదికాండము 2:15)

# విషయ సూచిక


1. ఒక సంపూర్ణ ప్రపంచంలో పని చేయుట 1

2. పని చేసే స్థలం—పతనం యొక్క ప్రభావం మరియు సిలువ యొక్క ప్రయోజనం 7

3. ఒక అసంపూర్ణ ప్రపంచంలో పని చేయుట 15

# 1

# ఒక సంపూర్ణ ప్రపంచంలో పని చేయుట

ఆదికాండములోని మొదటి మూడు అధ్యాయాలు భూమి పై దేవుని సృష్టిని గురించి, వాటి క్రమాన్ని గురించి వివరిస్తాయి. మానవజాతికి రూపకల్పన చేసి సృష్టించడాన్ని మరియు దేవుడు మనకు ఇచ్చిన భాద్యతను కూడా మనం చూడవచ్చు. "పని"కి సంబంధించి మనం చేయగలిగే కొన్ని పరిశీలనలు ఇక్కడ ఉన్నాయి.

## మనం సృజనాత్మకంగా ఉండడానికి రూపొందించబడ్డాము

మనం దేవుని స్వరూపంలో మరియు పోలికలో సృష్టించబడ్డాము. దేవుని ఉద్దేశ్యం ఏమిటంటే మనలను తన స్వంత స్వరూపంలోనూ మరియు పోలికలోనూ సృష్టించడాన్ని బట్టి ఆయన (దేవుడు) మన ద్వారా పునరుత్పత్తిని, ప్రాతినిధ్యతను ఈ భూమి మీద వెల్లడి చేయవచ్చు. దేవుడు సృష్టికర్త అనేది ఆయన గుణాలలో ఒకటి, కాబట్టి ఆయన సృజనాత్మకంగా ఉంటాడు. అందువలన దేవుని గుణానికి సంబంధించిన ఈ అంశాన్ని వ్యక్తపరచడానికి ప్రజలమైన మనం రూపొందించబడ్డాము.మనం సృజనాత్మకంగా ఉండడానికి రూపొందించబడ్డాము. ఆదాము, హవ్వ మరియు నరులందరూ ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుట ద్వారానూ—భూమిపై వారు సాధించిన విషయాల ద్వారానూ దేవుని యొక్క సృజనాత్మక సామర్థ్యాలను వ్యక్తపరచవచ్చు. నరులందరూ ఆయన సృష్టిని కనుగొని, ఆయన మనలో ఉంచిన సామర్థ్యాలను బట్టి అధ్భుతమైన పనులు చేయాలనేది దేవుని ఉద్దేశ్యంగా అర్థం చేసుకోవచ్చు.

## మనము పని చేయడానికి రూపొందించబడ్డాము

*"మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను"* (ఆదికాండము 2:15). దేవుడు ఆదామును ఏదెను తోట మధ్యలో ఉంచి, అతనికి కొన్ని బాధ్యతలను అప్పగించాడు. ఆదాము

ఆ తోటను దున్ని సేద్యపరచాలి అంటే అతనికి చేయవలసిన పని ఉంది. నరుడు పాపంలో పడడానికంటే ముందే ఏదెను తోటలో దేవుడు "పని"ని పరిచయం చేశాడు. పని అనేది దేవునిచే ఏర్పాటు చేయబడింది కాబట్టి పని అనేది ఒక ఘనమైన విషయం. వివాహాన్ని ఏర్పాటు చేయడానికంటే ముందే దేవుడు పనిని ఏర్పాటు చేశాడు.

మానవజాతికి దేవుడు అప్పగించిన పనిని అతిక్రమించడానికి సాతాను ఆసక్తి కనబరుస్తాడు అటువంటి సాతాను నుండి ఏదెను తోటను కాపాడడం కూడా ఆదాము పని. ఆదాము దేవుని సన్నిధిలో దేవునికి లోబడి ఉంటూ, అతనిలో ఉన్న దేవుని మహిమతో (దేవుని స్వరూపముతో మరియు పోలికతో) ఉన్నంత కాలం, ఆదాము విజయవంతంగా శత్రువును పారద్రోలగలుగుతాడు మరియు అతనికి అప్పగించిన పనిని రక్షించుకోగలడు. అంతేగాక, తోటలో ఆదాముకు ఇవ్వబడిన బాధ్యత ఆదాము సంతతి ద్వారా భూమి అంతటా విస్తరించబడుతుందని మనం ఊహించవచ్చు.

## హవ్వ పని చేసే ప్రదేశంలో తగిన సహాయకారిణిగా రూపొందించబడింది

దేవుడు హవ్వను *"వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను"* (ఆదికాండము 2:18). హవ్వ ఆదాముకు సాటియైన సహాయంగా, అతని ఒంటరితనాన్ని దూరం చేయడానికి మాత్రమే గాక అదే సమయంలో, తోటలో అతని బాధ్యతలలో అతనితో సహ-పనివారిగా మరియు భాగస్వామిగా ఉండేలా రూపొందించబడింది. తోటను సేద్యపరచుటకును దానిని కాచుటకును దేవుని నుండి ఆదాము పొందిన ఆదేశం ఇందులో ఇమిడి ఉంటుంది. హవ్వ తోటలో ఒక స్థానాన్ని కలిగి ఉంది మరియు దానిని సేద్యపరచడానికి మరియు రక్షించడానికి ఆదాముతో పాటు ఒక పాత్రను కలిగి ఉంది. మానవ జాతికి ఇవ్వబడిన ఆదేశంలో పురుషులతో పాటుగా స్త్రీలను దేవుడు రూపొందించాడు. పని ప్రదేశంలో మహిళలకు సముచిత పాత్ర మరియు ప్రభావవంతమైన స్థానం ఉంటుంది.

## సంపూర్ణ ప్రపంచంలో పని చేయుట

ఒకవేళ ఆదాము మరియు హవ్వ పాపం చేయకపోతే మరియు దేవుని అసలు ప్రణాళిక ప్రకారం మానవ జాతి చెక్కుచెదరకుండా కొనసాగితే? తోటలో పని చేయడం మరియు సమయం గడిచేకొద్దీ, పెరిగి దేవుడు ప్రజల కోసం ఉద్దేశించిన

దానిలో, ప్రత్యేకంగా పనికి సంబంధించి దానిలో ప్రవేశించడం ఎలా ఉంటుంది? మానవుడు పడిపోయి ఉండకపోతే—ఒక సంపూర్ణ ప్రపంచంలో పని స్థలం ఎలా ఉంటుంది?

బైబిలు కోణం నుండి ఇక్కడ కొన్ని పరిశీలనలు ఉన్నాయి.

## *ఆరాధన దినాలలో కూడా కొనసాగి ఉండేది*

దేవుని సన్నిధి రోజంతా మనల్ని కప్పిఉంచేది. మనం రోజంతా దేవునితో సంపూర్ణ సహవాసంలో ఉండేవాళ్లం. పని మరియు ఆరాధన వేరు వేరుగా ఉండేవి కాదు లేదా రోజులో వేర్వేరు గంటలుగా వర్గీకరించబడి ఉండేవి కాదు.

## *ఆరాధన మరియు పని రెండూ దేవుని కోసమే*

పని అనేది ఒక విధి కాదు కానీ, అది పరలోకము నుండి కేటాయించబడిన ప్రత్యేకమైన పని, అది దేవునికి చేసే పరిచర్య ఎందుకంటే దేవుడు అది చేయమని ఆదేశించాడు. ప్రతి ఒక్కరూ ప్రభువు కోసం పని చేస్తూ ఉండేవారు. " నేను ఇప్పుడు ప్రాపంచికమైన లేదా లౌకికమైన పని చేసి, ఇంటికి వచ్చిన తర్వాత దేవుడిని ఆరాధించడం వంటి పవిత్రమైన పని చేస్తాను" అనే భావన ఉండిఉండేది కాదు.

## *దేవుడు పనిలో ఉండి ఉండేవాడు*

తోటలో ఒక సాధారణ రోజు ఏ విధంగా ఉంటుందో ఆదికాండము 3:8 వివరించే విధానం గమనించినట్లైతే చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఆ వాక్యం ఇలా చెబుతుంది, "చల్లపూటను *ఆదామును అతని భార్యయు తోటలో సంచరించుచున్న దేవుడైన యెహూవా స్వరమును విని...*" ఆదాము మరియు హవ్వ తోటలో నివసిస్తూ దానిని సేద్యపరచి, దానిని కాపలా కాస్తున్నప్పుడు కూడా దేవుడు వారిని సందర్శించడానికి అలవాటుపడిన దృశ్యాన్ని ఇది చిత్రీకరిస్తుంది. బహుశా దేవుడు వారిని సందర్శించి, తన సృష్టిలో దాగి ఉన్న రహస్యాలను వారికి బోధించి ఉండేవాడు. బహుశా దేవుడు తన సృష్టిలో అందుబాటులో ఉన్న వాటిని ఎలా ఉపయోగించాలో మరియు కొత్త విషయాలు, కొత్త పనులు చేసే మార్గాలు మొదలైనవాటిని చూపించి ఉండవచ్చు. దేవుడు పనిలో ఉండి ఉంటే, దేవుని సృజనాత్మక సామర్థ్యాల వలన కొత్త ఆవిష్కరణలు, రూపకల్పనలు వంటి అంతులేని అవకాశాలతో ప్రజల ద్వారా వెల్లడి చేయబడి ఉండేవి. దేవుని సృష్టిలోని చట్టాలను కనుగొనడం మరియు ఉపయోగించడం ఉత్తేజకరమైనది. భూమిని ఎలా సేద్యపరచాలో మరియు పంటను ఏ విధానంలో పండించాలో దేవుడు రైతుకు బోధించడం అనే చిత్రాన్ని యెషయా ప్రవక్త మన కోసం ఈ విధంగా వివరించాడు.

**యెషయా 28:23-29**
**[23]చెవియొగ్గి నా మాట వినుడి ఆలకించి నేను పలుకునది వినుడి**
**[24]దున్నువాడు విత్తుటకు నిత్యము తన పొలముదున్నునా? అతడు దుక్కి పెల్లలు**
**నిత్యము బద్దలగొట్టునా?**
**[25]అతడు నేల సదునుచేసిన తరువాత నల్ల జీలకఱ్ఱ చల్లును తెల్ల జీలకఱ్ఱ చల్లును**
**గోధుమలు వరుసగా విత్తును యవలను తానేర్పరచిన చేనిలో చల్లును దాని అంచున**
**మిరపమొలకలు వేయును గదా?**
**[26]వాని దేవుడే తగిన క్రమము వానికి నేర్పియున్నాడు ఆయన వానికి ఆ పని**
**బోధించుచున్నాడు.**
**[27]సేద్యగాడు నల్ల జీలకఱ్ఱ పదునుగల యంత్రముచేత నూర్చడు బండిచక్రములను**
**జీలకఱ్ఱమీద నడిపింపడు గాని కఱ్ఱచేత నల్ల జీలకఱ్ఱను చువ్వచేత జీలకఱ్ఱను దుళ్ల**
**గొట్టును గదా?**
**[28]మనుష్యులు గోధుమలు గాలింపగా దాని నలుచుదురా? సేద్యగాడును ఎల్లప్పుడు**
**దాని నూర్చుచుండడు ఎల్లప్పుడును అతడు బండిచక్రమును గుఱ్ఱములను దాని**
**మీద నడిపించుచుండడు, దాని నలుపడు గదా!**
**[29]జనులు సైన్యములకధిపతియగు యెహోవాచేత దాని నేర్చుకొందురు. ఆశ్చర్యమైన**
**ఆలోచనశక్తియు అధిక బుద్ధియు అనుగ్ర హించువాడు ఆయనే**

దేవుని జ్ఞానం ఆయన సృష్టి అంతటిలోనూ మిళితమై ఉన్నది. యిర్మీయా 10:12 మనకు ఈ విధంగా తెలియజేస్తుంది, *"ఆయన తన బలముచేత భూమిని సృష్టించెను, తన జ్ఞానముచేత ప్రపంచమును స్థాపించెను, తన ప్రజ్ఞచేత ఆకాశమును విశాలపరచెను."*

జ్ఞానము మాట్లాడుతుంది మరియు ప్రకటిస్తుంది,

**సామెతలు 8:22-31**
**[22]పూర్వకాలమందు తన సృష్ట్యారంభమున తన కార్య ములలో ప్రథమమైనదానిగా**
**యెహోవా నన్ను కలుగజేసెను.**
**[23]అనాదికాలము మొదలుకొని మొదటినుండి భూమి ఉత్పత్తియైన కాలమునకు**
**పూర్వము నేను నియమింపబడితిని.**
**[24]ప్రవాహజలములు లేనప్పుడు నీళ్లతో నిండిన ఊటలు లేనప్పుడు నేను పుట్టితిని.**
**[25] పర్వతములు స్థాపింపబడకమునుపు కొండలు పుట్టకమునుపు**
**[26]భూమిని దాని మైదానములను ఆయన చేయక మునుపు నేల మట్టిని రవంతయు**
**సృష్టింపకమునుపు నేను పుట్టితిని.**
**[27]ఆయన ఆకాశవిశాలమును స్థిరపరచినప్పుడు మహాజలములమీద మండలమును**
**నిర్ణయించినప్పుడు నేనక్కడ నుంటిని.**

**[28]ఆయన పైన ఆకాశమును స్థిరపరచినప్పుడు జలధారలను ఆయన బిగించినప్పుడు**
**[29]జలములు తమ సరిహద్దులు మీరకుండునట్లు ఆయన సముద్రమునకు పొలిమేరను ఏర్పరచినప్పుడు భూమియొక్క పునాదులను నిర్ణయించినప్పుడు**
**[30]నేను ఆయనయొద్ద ప్రధానశిల్పినై అనుదినము సంతోషించుచు నిత్యము ఆయన సన్నిధిని ఆనందించుచునుంటిని.**
**[31]ఆయన కలుగజేసిన పరలోకమునుబట్టి సంతోషించుచు నరులను చూచి ఆనందించుచునుంటిని.**

పైన చెప్పబడిన విధంగా, దేవుడు తన సృష్టిని కనుగొనడంలో ప్రజలకు సహాయం చేసాడు. ప్రజలు దేవుని జ్ఞానం గురించి, దేవుని ఆలోచన గురించి అంతరార్దాలను తెలుసుకోగల శక్తిని ఇచ్చాడు.

## *ఫలవంతం, సఫలీకృతం మరియు అభివృద్ధి అనేవి సాధారణ ఫలితంగా ఉండేవి*

మానవులను  ఏ పని కొరకు దేవుడు రూపించాడో దానినే చేసేలా మానవులను దేవుడు ఆశీర్వదించాడు. దేవుని ఆశీర్వాదం ఫలవంతంను, సఫలీకృతంను మరియు అభివృద్ధిని కలిగిస్తుంది. మన విషయాలలో వృద్ధి చెందడం, వర్ధిల్లడం, మెరుగుపడటం మరియు సఫలీకృతమవడం  వంటివి గమనించినప్పుడు సాధారణమైనవిగా అనిపిస్తుండేది.

## *పని చేయుట అనేది ఆనందదాయకంగా, తృప్తిగా ఉండి ఉండేది*

సంపూర్ణ ప్రపంచంలో, పని ఆనందదాయకంగా ఉండేది, ఎంతో ఉల్లాసంగా ఉండేది. ప్రతి రోజు చివరిలో, లాభించే విషయాలను మనము ఆనందంగా చూస్తాము మరియు వాటి గురించి సంతోషంగా ఉంటాము. రోజు చివరిలో నిరాశ లేదా పనికిరాని శ్రమ చేశామనే భావన ఉండదు. ప్రతి రోజు చేసే పని అర్ధవంతమైనది, ప్రయోజనకరమైనది  మరియు ఆనందంతో కూడుకున్నది. రాబోయే యుగంలో పరిస్థితులు ఎలా ఉంటాయో యెషయా మనకు ఇచ్చే సమీక్ష బహుశా దీని గురించి ఒక సంగ్రహావలోకనం(క్లుప్తదర్శణం) ఇస్తుంది.

**యెషయా 65:21-23**
**[21]జనులు ఇండ్లు కట్టుకొని వాటిలో కాపురముందురు ద్రాక్షతోటలు నాటించుకొని వాటి ఫలముల ననుభ వింతురు.**
**[22]వారు కట్టుకొన్న యిండ్లలో వేరొకరు కాపురముండరు వారు నాటుకొన్నవాటిని వేరొకరు అనుభవింపరు నా జనుల ఆయుష్యము వృక్షాయుష్యమంత యగును నేను ఏర్పరచుకొనినవారు తాము చేసికొనినదాని ఫలమును పూర్తిగా అనుభ వింతురు**

**23వారు వృథాగా ప్రయాసపడరు ఆకస్మికముగా కలుగు అపాయము నొందుటకై పిల్లలను కనరు వారు యెహోవాచేత ఆశీర్వదింపబడినవారగుదురు వారి సంతానపువారు వారియొద్దనే యుందురు.**

పని చేసే చోట అపాయాలు, దురదృష్టాలు, ఇబ్బందులు మరియు ఆర్థిక సంక్షోభాలు తెలియనివిగా ఉండేవి!

# 2

# పని చేసే స్థలం—పతనం యొక్క ప్రభావం మరియు సిలువ యొక్క ప్రయోజనం

## పతనం కష్టతరం చేసింది

పతనం పని స్థలంపై ప్రభావం చూపింది. దేవుడు ఫలితాన్ని ప్రకటించాడు.

**ఆదికాండము 3:17-19**
**17..."నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు;**
**18అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును; పొలములోని పంట తిందువు;**
**19నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు; ఏలయనగా నేలనుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను."**

పనిస్థలం శపించబడినది. ఫలాలను ఆస్వాదించడానికి చెమటోడ్చి, శ్రమపడి, కష్టపడాల్సి ఉంటుంది. మరియు ఇది ఒక వ్యక్తి జీవితాంతం కొనసాగుతుంది. పని చేసే స్థలంలో వ్యతిరేకతలు, అడ్డంకులు మరియు నొప్పి (ముండ్ల తుప్పలను గచ్చపొదలను) కలిగించే విషయాలు ఉంటాయి. వీటిలో ఏదీ కూడా పని చేసే స్థలంలో దేవుని అసలు ఉద్దేశ్యంలో భాగం కాదు.

## పతనాన్ని తారుమారు చేసిన సిలువ

ప్రభువైన యేసుక్రీస్తు మనలను పూర్తిగా పతనం నుండి విమోచించడానికి వచ్చాడు. పతనం కారణంగా మానవ జాతిపైకి వచ్చిన ప్రతిదీ యేసు ప్రభువు సిలువపై చేసిన విమోచన పని ద్వారా మరియు ఆయన మరణించి, సమాధి చేయబడి, పునరుత్థానం చెందుట ద్వారా తారుమారు అయ్యింది. ఇలా తారుమారు అయిన వాటిలో పని చేసే స్థలంలో పతనం యొక్క ప్రభావం కూడా ఉంది. యేసు ద్వారా దేవుడు చేయాలనుకున్న వాటిని బైబిల్ మనకు బోధిస్తుంది, "*ఆయన సిలువ రక్తముచేత సంధిచేసి, ఆయనద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను పరలోక మందున్నవైనను, వాటినన్నిటిని*

*ఆయనద్వారా తనతో సమాధానపరచుకొనవలెననియు తండ్రి అభీష్టమాయెను"* (కొలస్సీయులకు 1:20). సిలువ అనేది విమోచనను కలుగచేస్తుంది మరియు పతనం వల్ల ప్రభావితమైన "అన్ని విషయాలను" చివరకు పని స్థలంతో సహా అన్నిటినీ పునరుద్ధరిస్తుంది. మనము పతనం నుండి విమోచించబడ్డాము. మన విమోచనలో కొంత భాగం వర్తమాన (ప్రస్తుత) కాలపు వాస్తవికతలో (గలతీయులకు 1:4; ఎఫెసీయులకు 1:7) మరియు కొంత భాగం భవిష్యత్తులో కూడా ఉందని మనము అర్థం చేసుకోవచ్చు. మన విమోచన యొక్క సంపూర్ణత ఇంకా అనుభవించవలసి ఉంది (ఎఫెసీయులకు 1:14). దేవుని కుమారుల ప్రత్యక్షతకొరకు సృష్టి మిగుల ఆశతో తేరి చూచుచు కనిపెట్టుచున్నది. ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణకలదని మనము గ్రహించాలి (రోమీయులకు 8:19-23). మనం ఈ జీవితంలో దేవుని దివ్యవాక్యమును రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావమును విమోచించబడిన వ్యక్తులుగా రుచి చూస్తాము (హెబ్రీయులు 6:5). మనము ఇక్కడే, ఇప్పుడే పొందగల విమోచన ప్రయోజనాలు ఉన్నాయి. ఉదాహరణకు, భవిష్యత్తులో మనం పునరుత్థానం చేయబడే మహిమాన్వితమైన శరీరాలను కలిగి ఉంటాము, అయితే ఇప్పుడే విమోచన ప్రయోజనం పొందే క్రమంలో అనారోగ్యం మరియు వ్యాధి నుండి స్వస్థతను అనుభవించవచ్చు. అదేవిధంగా, యెషయా గ్రంథము 65:21-23 రాబోయే యుగంలో పని ప్రదేశాన్ని వివరిస్తుంది , విమోచన ప్రయోజనాలు మన ప్రస్తుత పని, పని స్థలం మరియు పని జీవితంపై ప్రభావం చూపుతాయని మనం ఆశించవచ్చు.

## పతనమయిన ప్రపంచంలో విమోచించబడిన నిబంధన ప్రజలు

విశ్వాసులుగా, మనం పతనమైన ప్రపంచంలో జీవిస్తున్నప్పటికీ దేవునితో నిబంధనలో ఉన్న మనం విమోచించబడిన ప్రజలమై యున్నాము. కాబట్టి, ఈ ప్రపంచంలో ఉన్న చెడును మనం ఎదుర్కొంటాము అనేది నిజం. ఏదేమైనప్పటికీ, ఎవరి జీవితాలలో అయితే సిలువ శక్తి పని చేస్తుందో వారు ప్రభువుచేత విమోచించబడిన వారిగా—కొత్త నిబంధన ప్రజలుగా జీవించడానికి మనము ఇక్కడ ఉన్నాము. కాబట్టి, ప్రతిరోజు, మనం మన పని చేసే స్థలంలోకి వెళ్లినప్పుడు, మన పనిని, మన పని స్థలాన్ని మరియు మన పని జీవితాన్ని ప్రభావితం చేసే సిలువ యొక్క విమోచన శక్తిని మనం తప్పనిసరిగా విశ్వసించాలి. సిలువ కారణంగా, శాపం తారుమారు చేయబడింది మరియు మన పని స్థలం

ఆశీర్వదించబడింది. సిలువ కారణంగా, మనం చేసే పనిలో ఫలవంతమైన దాన్ని మరియు ఆనందాన్ని ప్రకటిస్తాము. సిలువ కారణంగా, వ్యతిరేకతలు, అడ్డంకులు మరియు నొప్పి (ముండ్ల తుప్పలను గచ్చపొదలను) కలిగించే విషయాలను తోసిపుచ్చి బదులుగా, దేవుని ఉద్దేశాలను స్థాపించాలని ప్రకటించాలి. సిలువ కారణంగా, పని చేసే స్థలంలో దేవుని అసలు ఉద్దేశాన్ని మనం తిరిగి పొందవచ్చు.

దేవుడు అబ్రాహాముతో రక్త నిబంధనను స్థాపించాడు, దానిని మనం అబ్రహాము నిబంధనగా సూచిస్తాము. తదనంతరం, మోషే ద్వారా దేవుడు ధర్మశాస్త్రాన్ని స్థాపించాడు, దీనిని పాత నిబంధన అని కూడా పిలుస్తారు, ఇది కూడా రక్త త్యాగంపై ఆధారపడి ఉంది. ఈ నిబంధనలు కల్వరిలో చిందిన తన స్వంత రక్తము ద్వారా ప్రభువైన యేసుక్రీస్తుచే స్థాపించబడిన కొత్త నిబంధనను సూచించడానికి ఉపయోగపడతాయి. పాత నిబంధన కంటే కొత్త నిబంధన చాలా గొప్పది. "...*ఆయన మరి శ్రేష్ఠమైననిబంధనకు పూటకాపాయెను*" (హెబ్రీయులకు 7:20). "*ఈయన యైతే ఇప్పుడు మరియెక్కువైన వాగ్దానములనుబట్టి నియమింపబడిన మరి యెక్కువైన నిబంధనకు మధ్యవర్తియై యున్నాడు...*" (హెబ్రీయులు 8:6).

అబ్రహాము నిబంధన మరియు పాత నిబంధన ద్వారా "పని", "శ్రమ", మరియు "సంపద సృష్టించడం" మొదలైనవి ఎలా ప్రభావితమయ్యాయో మనం చూస్తాము. ఈ రెండు నిబంధనలలో కేవలం పని చేసే స్థలానికి సంబంధించిన ఆశీర్వాదాల కంటే కూడా ఇంకా ఎన్నో ఎక్కువ ఆశీర్వాదాలు ఉన్నాయన్నది నిజం. కానీ, ఈ అధ్యయనంలో, మనము ప్రత్యేకంగా పని, పని చేసే స్థలం మరియు పని జీవితంపై దృష్టి పెడుతున్నాము, అందువల్ల, నిబంధనలు ఈ విషయాలను ఎలా ప్రభావితం చేశాయో పరిశీలించడానికి మనము ఆసక్తి కలిగి ఉంటాము. పతనం వలన నేల శపించబడినదనే స్పష్టమైన ప్రకటన వచ్చింది మరియు ఏదైనా ఫలితాన్ని చూడడానికి మనిషి శ్రమించవలసి వచ్చింది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, అబ్రహాము నిబంధన లేదా పాత నిబంధన క్రింద ఉన్న వారికి, దేవుడు ఈ రంగాలలోనే ఆశీర్వాదాలను ప్రకటించాడు. మరియు వారు దానిని అనుభవించారు కూడా! కొత్తనిబంధన అనేది పాతనిబంధనకంటే చాలా ఉన్నతమైనది కాబట్టి, మన పని జీవితంలో విమోచన మరియు నిబంధన ఆశీర్వాదాల యొక్క గొప్ప ప్రయోజనాలు కాకపోయినా, అటువంటి వాటినే మనం సాధారణంగా ఆశించాలి.

దేవుడు ఒక ఆశీర్వాదాన్ని ప్రకటించినప్పుడు, ఆ ఆశీర్వాదం సంపూర్ణమైనది మరియు జీవితంలోని అన్ని రంగాలను ప్రభావితం చేస్తుందని కూడా మనం అర్థం చేసుకోవాలి. దేవుడు అబ్రాహాముతో, "నేను నిన్ను *మరియు నీ సంతానమును ఆశీర్వదిస్తాను*" అని చెప్పాడు. అబ్రాహామునకు మరియు అతని వారసులకు స్వస్థత అనేది ఈ ఆశీర్వాదంలో భాగమే అని ప్రత్యేకంగా చెప్పలేదు. అయితే, మనం సువార్తలలో చూసినప్పుడు, 18 సంవత్సరాల నుండి నడుము వంగిపోయి అలానే ఉన్న ఒక స్త్రీని యేసు ప్రభువు కనుగొన్నప్పుడు, ఆమె అబ్రాహాము వంశస్థురాలు కాబట్టి ఆమెకు స్వస్థత పొందే హక్కు ఉందని ప్రకటించి ఆమెను స్వస్థపరిచాడు. ఆయన "*ఇదిగో పదునెనిమిది ఏండ్లనుండి సాతాను బంధించిన అబ్రాహాము కుమార్తెయైన యీమెను విశ్రాంతిదినమందు ఈ కట్లనుండి విడిపింపదగదా? అని అతనితో చెప్పెను.*" (లూకా 13:16) స్వస్థత అనేది అనుగ్రహించబడిన ఆశీర్వాదాలలో ఒకటి అని దేవుడు అబ్రాహాముతో ప్రత్యేకంగా చెప్పనప్పటికీ, ఆమె అబ్రాహాము ఆశీర్వాదాన్ని వారసత్వంగా పొందింది కాబట్టి ఆమెకు స్వస్థత పొందే హక్కు ఉంది. దేవుడు "నేను నిన్ను *ఆశీర్వదిస్తాను*" అని మరియు అబ్రాహాము వంశస్థులతో ఈ ఆశీర్వాద నిబంధనను ఏర్పాటు చేస్తానని చెప్పాడు (ఆదికాండము 12:1-3; ఆదికాండము 17:7). కాబట్టి, దేవుడు మనలను ఆశీర్వదిస్తానని ప్రకటించినప్పుడు, ఆయన మంచితనం, ఆయన దయ, ఆయన కరుణ, ఆయన శక్తి, ఆయన స్వస్థత, ఆయన ప్రణాళిక, మొదలైనవి మనం అనుభవించగలిగేలా—ఆయన ఎవరు అని మనం తెలుసుకునేలా ఆయన మన జీవితాల్లో అన్నిటి నుండి విడుదల దయచేస్తాడని అర్థం. మరియు అందువలన క్రింద పేర్కొన్నట్లుగా, అబ్రహాము నిబంధనను, పాత నిబంధనను చూసినప్పుడు, ప్రభువు తన నిబంధన ద్వారా ప్రజలు వారి పని స్థలాలలో ఆశీర్వాదాన్ని అనుభవించేలా చేసారని మనం గమనిస్తాము.

## నీ నేల ధన్యమైనది

అబ్రాహాము తన జీవితంలో దేవుని ఆశీర్వాదాలను అనుభవించాడు. అబ్రాహాము బహు ధనవంతుడిగా (ఆదికాండము 13:2) కనిపించినప్పటికీ  దేవుని ఆశీర్వాదం అతనికి ఫలసాయం కలిగి మరింత అభివృద్ధి చెందేలా చేసింది. "*అబ్రాహాము బహు కాలము గడిచిన వృద్ధుడై యుండెను. అన్ని విషయములలోను యెహోవా అబ్రాహామును ఆశీర్వదించెను*" (ఆదికాండము 24:1). "*యెహోవా నా యజమానుని బహుగా ఆశీర్వదించెను గనుక అతడు గొప్పవాడాయెను; అతనికి గొఱ్ఱెలను గొడ్లను వెండి బంగారములను దాస దాసీ జనమును ఒంటెలను*

*గాడిదలను దయచేసెను*" (ఆదికాండము 24:35).

అబ్రాహాము కుమారుడైన ఇస్సాకు దేవుని ఆశీర్వాదాన్ని పని స్థలంలో అనుభవించాడు. "*ఇస్సాకు ఆ దేశమందున్న వాడై విత్తనము వేసి ఆ సంవత్సరము నూరంతలు ఫలము పొందెను. యెహోవా అతనిని ఆశీర్వదించెను గనుక ఆ మనుష్యుడు గొప్పవాడాయెను. అతడు మిక్కిలి గొప్పవాడగువరకు క్రమ క్రమముగా అభివృద్ధి పొందుచు వచ్చెను*"(ఆదికాండము 26:12,13).

పాత నిబంధన ప్రకారం, దేవుడు తనపట్ల విధేయతతో నడిచే వారికి ఈ క్రింది ఆశీర్వాదాలను ప్రకటించాడు.

**ద్వితీయోపదేశకాండము 28:3-6**
**3నీవు పట్టణములో దీవింపబడుదువు; పొలములో దీవింప బడుదువు;**
**4నీ గర్భఫలము నీ భూఫలము నీ పశువుల మందలు నీ దుక్కి టెద్దులు నీ గొఱ్ఱె మేకల మందలు దీవింపబడును;**
**5నీ గంపయు పిండి పిసుకు నీ తొట్టియు దీవింపబడును.**
**6నీవు లోపలికి వచ్చునప్పుడు దీవింప బడుదువు; వెలుపలికి వెళ్లునప్పుడు దీవింపబడుదువు.**

పతనం పని స్థలంలోనికి శాపాన్ని తెచ్చిపెట్టింది, కానీ ఆయనతో రక్త నిబంధనలో ఉన్నవారికి, దేవుడు వారి పనిస్థలంలో ఒక ఆశీర్వాదాన్ని ప్రకటించాడు. కొత్త నిబంధనలో మన కోసం దీనిని ఆశించకూడదా?

## మీ చేతుల పని అంతా ఆశీర్వదించబడింది

పతనం అనేది కష్టాలను,వేదనను, చెమటను మరియు శ్రమను తెచ్చిపెట్టింది అంతేగాక పని చేసే స్థలంలోని ఆ శ్రమ నుండి కనీస ఫలాలను మాత్రమే పొందింది. ఆయనతో రక్త నిబంధనలో ఉన్నవారికి, దేవుడు వారి పనిపై ఆశీర్వాదాలను ప్రకటించాడు.

**ద్వితీయోపదేశకాండము 28:8,12-14**
**8నీ కొట్లలోను నీవు చేయు ప్రయత్నము లన్నిటి లోను నీకు దీవెన కలుగునట్లు యెహోవా ఆజ్ఞాపించును. నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశములో ఆయన నిన్ను ఆశీర్వదించును.**
**12యెహోవా నీ దేశముమీద వర్షము దాని కాలమందు కురిపించుటకును నీవు చేయు కార్యమంతటిని ఆశీర్వదించుటకును, ఆకాశ మను తన మంచి ధననిధిని తెరచును. నీవు అనేకజనము లకు అప్పిచ్చెదవు కాని అప్పుచేయవు**

**[13]నేడు నేను మీకా జ్ఞాపించు మాటలన్నిటిలో దేనివిషయములోను కుడికి గాని యెడమకుగాని తొలగి**
**[14]అన్యుల దేవతలను అనుసరింపకయు వాటిని పూజింపకయు నున్నయెడల, నీవు అనుసరించి నడుచుకొనవలెనని నేడు నేను నీకాజ్ఞా పించుచున్న నీ దేవుడైన యెహోవా ఆజ్ఞ లను విని వాటిని అనుసరించి గైకొనినయెడల, యెహోవా నిన్ను తలగా నియమించునుగాని తోకగా నియమింపడు. నీవు పైవాడ వుగా ఉందువుగాని క్రింది వాడవుగా ఉండవు.**

పాత నిబంధన క్రింద, దేవుడు తన ప్రజలకు హామీ ఇచ్చాడు, వారు ఆయన మార్గాల్లో మరియు ఆయన వాక్యం ప్రకారం నడుచుకుంటే, వారు తమ చేతి పనిలో వర్ధిల్లుతారు. అందుకే, పరిశుద్ధాత్మ ప్రేరణతో కీర్తనాకారుడు ఇలా వ్రాశాడు,

**కీర్తనలు 1:1-3**
**[1]దుష్టుల ఆలోచనచొప్పున నడువక పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక**
**[2]యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు.**
**[3]అతడు నీటికాలువల యోరను నాటబడినదై ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చెట్టువలె నుండును అతడు చేయునదంతయు సఫలమగును.**

కొత్త నిబంధనలో మన కోసం దీనిని ఆశించకూడదా?

## దేవుడు సంపదను పొందే శక్తిని ఇస్తాడు

పాత నిబంధనలో ఉన్నవారు ప్రభువు పట్ల భయభక్తులతో, విధేయతతో నడిచినంత కాలం వారితో తన నిబంధనలో భాగంగా సంపదను పొందే శక్తిని దేవుడే ఇచ్చాడని అర్థం చేసుకుంటారు.

**ద్వితియోపదేశకాండము 8:18**
**"కాగా నీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొన వలెను. ఏలయనగా తాను నీ పితరులతో ప్రమాణము చేసినట్లు తన నిబంధనను నేటివలె స్థాపింపవలెనని మీరు భాగ్యము సంపాదించుకొనుటకై మీకు సామర్థ్యము కలుగజేయువాడు ఆయనే.**

**కీర్తనలు 112:1-3**
**[1]యెహోవాను స్తుతించుడి యెహోవాయందు భయభక్తులుగలవాడు ఆయన ఆజ్ఞలను బట్టి అధికముగా ఆనందించువాడు ధన్యుడు.**
**[2]వాని సంతతివారు భూమి మీద బలవంతులగుదురు యథార్థవంతుల వంశపువారు**

**దీవింపబడుదురు**
**[3]కలిమియు సంపదయు వాని యింట నుండును వాని నీతి నిత్యము నిలుచును.**

కొత్త నిబంధనలో మన కోసం దీనిని ఆశించకూడదా?

## తినివేయువాడు గద్దించబడెను

పాత నిబంధన క్రింద ఉన్నవారు తమ శ్రమ ఫలంతో దేవుణ్ణి గౌరవించాలని బోధించబడ్డారు. వారు తమ పని ప్రదేశంలో సంపాదించిన దానిలో కొంత భాగాన్ని ప్రభువుకు ఇచ్చారు. దేవునికి ఇవ్వడం, నిజంగా దేవునికి చేసే ఆరాధన అయితే, వారు మరింత ఎక్కువ ఫలాలను అనుభవించేలా పొందుకున్నారు.

**సామెతలు 3:9,10**
**[9]నీ రాబడి అంతటిలో ప్రథమఫలమును నీ ఆస్తిలో భాగమును ఇచ్చి యెహోవాను ఘన పరచుము.**
**[10]అప్పుడు నీ కొట్లలో ధాన్యము సమృద్ధిగా నుండును నీ గానుగులలోనుండి క్రొత్త ద్రాక్షారసము పైకి పొరలి పారును.**

విధేయతతో తమ ఉత్పత్తి(అంటే ఆదాయం, సంపాదన)లో పదవ వంతును దేవుని మందిరానికి తీసుకువచ్చిన వారికి, దేవుడు వాగ్దానం చేశాడు,

**మలాకీ 3:11**
**"మీ పంటను తినివేయు పురుగులను నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనముచేయవు, మీ ద్రాక్షచెట్లు అకాలఫలములను రాల్పకయుండునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

పతనం అనేది పని చేసే స్థలంలో "ముండ్ల తుప్పలను గచ్చపొదలను" కలిగించింది. కానీ తమ నేల ఫలాలు నాశనం చేయబడకుండా చూసేందుకు ఆయనకు విధేయతతో నడిచే తన నిబంధన ప్రజలకు దేవుడే హామీదారుగా నిలిచాడు,

కొత్త నిబంధనలో మన కోసం దీనిని ఆశించకూడదా?

## మీరు మీ చేతుల కష్టార్జితమును అనుభవించెదరు

పాత నిబంధన క్రింద ఉన్న దేవుని ప్రజలు ప్రభువు యొక్క ఆశీర్వాదంలో భాగంగా, మన పనిని మరియు మన పని ఫలాలను అనుభవించవచ్చని అర్థం చేసుకున్నారు. మరియు ఆ ఆశీర్వాదం మనతో అలానే కొనసాగుతుంది.

**కీర్తనలు 128:1,2**
**[1]యెహోవాయందు భయభక్తులు కలిగి ఆయన త్రోవలయందు నడుచువారందరు ధన్యులు.**
**[2]నిశ్చయముగా నీవు నీ చేతుల కష్టార్జితము ననుభవించెదవు నీవు ధన్యుడవు నీకు మేలు కలుగును.**

**ప్రసంగి 3:13**
**మరియు ప్రతివాడు అన్నపానములు పుచ్చు కొనుచు తన కష్టార్జితమువలన సుఖమనుభవించుట దేవు డిచ్చు బహుమానమే అని తెలిసికొంటిని.**

**ప్రసంగి 5:19**
**మరియు దేవుడు ఒకనికి ధనధాన్యసమృద్ధి ఇచ్చి దాని యందు తన భాగము అనుభవించుటకును, అన్నపానములు పుచ్చుకొనుటకును, తన కష్టార్జితమందు సంతోషించుటకును వీలు కలుగజేసినయెడల అతనికి ఆ స్థితి దేవుని ఆశీర్వాదమువలన కలిగినదను కొనవలెను.**

ఇది మీ పనిని ఆస్వాదించడానికి మరియు మీ పని యొక్క ఫలాన్ని అనుభవించడానికి దేవుడు ఇచ్చిన ఒక బహుమతి. దేవుడు ఇప్పటికీ ఈ బహుమతిని నేడు తన ప్రజలకు ఇస్తున్నాడు!

# 3

# ఒక అసంపూర్ణ ప్రపంచంలో పని చేయుట

ఈ అధ్యయనంలో మా లక్ష్యం ఏమిటంటే, విశ్వాసులు మన పని స్థలాన్ని విమోచన వెలుగులో చూసేలా ప్రోత్సహించడం, తద్వారా మన పని, పని స్థలం మరియు పని జీవితం కోసం దేవుని యొక్క అసలు ఉద్దేశాలను తిరిగి కనుగొనే ఎంపికను ఎంచుకొనేలా చేయడం. మనం వాస్తవానికి, యథాతథ స్థితి(దేవుని యొక్క అసలు ఉద్దేశాలను తిరిగి కనుగొనకుండా ఉండే స్థితి)కి అంగీకరించడమే గాక ప్రపంచంలోని అందరిలాగే మన పని జీవితాన్ని గడపవచ్చు లేదా క్రీస్తు యొక్క విమోచన పనిని అమలు చేయడానికి, పనిస్థలంలో మన కొత్త నిబంధన ఆశీర్వాదాలను పొందేందుకు మనము ఖచ్చితమైన ఎంపిక చేసుకోవచ్చు.

మన పనిస్థలంలో విషయాలు భిన్నంగా ఉంటాయని మనం ఆశించవచ్చు.

మీరు మీ తోటను జాగ్రత్తగా చూచుకొనుట (మీ పనిని చేయుట) ద్వారా దేవుడు మొదట ఉద్దేశించిన దానిని పొందుకోవడానికి ప్రయత్నిస్తారా? విమోచించబడిన, దేవుని నిబంధన బిడ్డగా మీ పని కోసం, పని స్థలం కోసం మరియు పని జీవితం కోసం మీరు విశ్వాసంతో దేవుని చెంతకు చేరుకుంటారా?

## సిలువ యొక్క శక్తి మీ పని స్థలాన్ని మరియు పని జీవితాన్ని ప్రభావితం చేస్తుందని ఆశించండి

మనం పతనమైన ప్రపంచంలో ఉన్నాం. జీవితం ఎప్పుడూ సాఫీగా ఉండదు. పని చేసే స్థలంలో విషయాలు ఎల్లప్పుడూ సులభంగా ఉండవు. నిరుత్సాహాలు, సవాళ్లు, అన్యాయమైన అధికారులు మరియు పని చేసే స్థలంలో అనాలోచితమైన పనులు చేసే వ్యక్తులు ఉంటారు. మార్కెట్లు హెచ్చుతగ్గులకు లోనవుతాయి, ఆర్థిక వ్యవస్థలు పెరుగుతాయి, పడిపోతాయి మరియు తొలగింపులు, తగ్గింపులు మరియు అన్ని రకాల ఇతర ఊహించని అసౌకర్య మార్పులు ఉంటాయి. భక్తిహీనతను ప్రోత్సహించడంలాంటి అనైతిక మార్గాల ద్వారా భారీ లాభాలు ఆర్జించే సంస్థలు ఉంటాయి.

ఒక వైపు గొప్ప సంపద మరియు మరొక వైపు గొప్ప పేదరికం, కొరత ఉంటుంది. వీటన్నింటి మధ్య విశ్వాసులుగా, పని స్థలంలో మనం ఏ పాత్రలో ఉన్నా గానీ, విమోచించబడిన వ్యక్తులుగానూ, నిబంధనలో ఉన్న వ్యక్తులుగానూ మనం పని చేస్తున్న స్థలంలోనే పనిచేయాలని నిర్ణయించుకోగలమా?

## నా విశ్వాస ప్రకటన

*నేను నా పని ప్రదేశంలోకి వెళ్లినప్పుడు, నా పనిని, నా పని స్థలాన్ని మరియు నా పని జీవితాన్ని ప్రభావితం చేయడానికి నేను సిలువ యొక్క విమోచన శక్తిని పొందుతాను. సిలువ కారణంగా, శాపం తారుమారు చేయబడింది మరియు నా పని స్థలం ఆశీర్వదించబడింది. సిలువ కారణంగా, నేను చేసే పనిలో సఫలతను మరియు ఆనందాన్ని ప్రకటిస్తున్నాను. సిలువ కారణంగా, నేను పనిచేసే స్థలంలో ముండ్ల తుప్పలను గచ్చపొదలను, ఇబ్బందులను, వ్యతిరేకతలను, అడ్డంకులను మరియు నొప్పిని కలిగించే విషయాలను తోసిపుచ్చి బదులుగా, దేవుని ఉద్దేశాలను స్థాపించాలని ప్రకటిస్తున్నాను. సిలువ కారణంగా, పని చేసే స్థలంలో దేవుని అసలు ఉద్దేశాలను నేను తిరిగి పొందాను.*

## మీరు పని చేసే రోజు కూడా దేవుణ్ణి ఆరాధించండి

మీ చుట్టుపక్కల ఉన్న మిగిలిన వ్యక్తులు "ధన దేవత"ను సేవించుచూ, ఏ విధమైన విశ్రాంతి లేకుండా సంపదను వెంబడిస్తున్నప్పుడు, మీరు మీ పని చేసే రోజు కూడా ఆయనను ఆరాధించడానికి మరియు ఆయన సన్నిధిని అనుభవించడానికి ప్రయత్నిస్తారా? మీరు రోజంతా మీ పని ప్రదేశంలో దేవుని సన్నిధికి ఆతిథ్యమిస్తారా? మిగతావన్నీ మీకు ఇవ్వబడతాయని తెలిసి మీ పని దినాలలో ఎల్లప్పుడూ ఆయన రాజ్యాన్ని మరియు ఆయన నీతిని మొదట వెదకాలని మీరు నిర్ణయించుకుంటారా (మత్తయి 6:33)?

అలా చేయడానికి కొన్ని మార్గాలలో ఒకటి రోజంతా మీ మనసులో తరచుగా ప్రార్థన చేయడం. ఇది రోజంతా దేవునికి చిన్న ప్రార్థన "ట్వీట్లు" పంపడం లాంటిది. మీరు ఏమి చేస్తున్నారో ఆయనతో మాట్లాడండి, అది—మీరు చేయబోయే ఫోన్ కాల్, మీరు వెళ్లబోయే సమావేశం, మీరు పని చేయవలసిన ప్రణాళిక, మీరు చేరుకోవాల్సిన విక్రయ లక్ష్యాలు, మీరు ఇవ్వబోయే ఉపన్యాసం...ఏమైనా కావచ్చు! మీరు పొందే ప్రతి చిన్న ఆశీర్వాదానికి, జరిగే ప్రతి మంచి విషయానికి, మీరు పని చేసే వారి కోసం మొదలైన వాటికి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించండి.

రోజంతా ఆయన గురించి మెలుకువగా ఉండండి. మీకు వీలైనప్పుడల్లా,

మీ మనసులో ఒక పాటను ఉంచుకోండి. "*ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట సమస్తమును గూర్చి తండ్రియైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు,*" (ఎఫెసీయులు 5:19, 20) ఉండండి.

రోజంతా శాంతితో మరియు దేవుని ప్రేమలో నడవండి. శాంతితో నడవడం మరియు ప్రేమలో నడవడం అంటే "ఆయనలో," ఆయన సమక్షంలో నడవడం. "...*ప్రేమయందు నిలిచియుండువాడు దేవునియందు నిలిచియున్నాడు, దేవుడు వానియందు నిలిచియున్నాడు*" (1 యోహాను 4:16).

## దేవునికి చేసే ఆరాధన లా పని చేయండి

మీ పనిని విధిగా, అనివార్యమైన విపత్తుగా, ఖచ్చితంగా మీరు భరించాల్సిన భారంగా లేదా మరేదైనా "లౌకిక" లేదా భక్తిహీనమైన విషయంగా చూడకండి. దేవుడు పనిని రూపొందించాడు మరియు ఇది మంచి విషయం. దేవుడు మీరు ఏమి చేయాలని అనుకుంటున్నారో మీరు ఆ పని చేస్తున్నంత కాలం, మీరు ఆయన అప్పగించిన పనిలో ఉంటారు. మీరు ఆయన చిత్తాన్ని చేస్తున్నారు. మీ పని మరియు మీ ఆరాధన దేవునికి జరిగినట్లుగా జరుగుతుంది. మీరు ఆరాధించేటప్పుడు, మీరు మీ హృదయంతో చేస్తారు. అలాగే, మీరు పని చేస్తున్నప్పుడు, మీ పూర్ణహృదయంతో దేవునికి చేసినట్టుగా చేయండి.

**కొలొస్సయులకు 3:23,24**
**23ప్రభువు వలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని యెరుగుదురు గనుక,**
**24మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మన స్ఫూర్తిగా చేయుడి, మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులైయున్నారు.**

వీటిలో మీరు అసహ్యించుకునే కొన్ని పనులు ఉండవచ్చనేది నిజం. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అనిపించేలా కొన్ని ప్రత్యేక పనులు మీకు ఇవ్వబడవచ్చు. మీరు పూర్తి చెయ్యడానికి వీలు లేని కొన్ని పనులు కేటాయించబడవచ్చు లేదా మీరు పూర్తి చేయాలని అడిగిన వాటిని సాధించడం చాలా అసంభవమని మీకు తెలుసు. మీరు చేసే పనిని ఎప్పటికీ అభినందించని కృతజ్ఞత లేని ఉన్నతాధికారులు మీకు ఉండవచ్చు. మీ ఉత్తమ ప్రయత్నాలు గుర్తించబడకపోవచ్చు. మనమందరం పని చేసే స్థలంలో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటాం. కానీ, అలాంటి వాటి మధ్య, మీరు దేవుని వైపు చూస్తూ, మీరు

ఆయనకు చేసినట్టుగా ఉల్లాసంగా, కృతజ్ఞతతో కూడిన హృదయంతో మీకు అప్పగించిన పని ఏదైనా చేయగలరా? మరియు మీ ముఖంపై చిరునవ్వుతో పని చేయండి, ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి మీకు ఆదేశాలు ఇచ్చింది ఎవ్వరైనా కానీ మీరు ప్రభువునకు సేవ చేస్తున్నట్టే. "*క్రీస్తు దాసులమని యెరిగి దేవుని చిత్తమును మన: పూర్వకముగా జరిగించుచూ, మనుష్యులకు చేసినట్టుకాక ప్రభువునకు చేసినట్టే యిష్టపూర్వకముగా సేవచేయుడి*" (ఎఫెసీయులు 6:7).

## మీ పనిలో దేవుడు మీతో ఉన్నాడు

మీరు మీ పని ప్రదేశానికి వెళ్లినప్పుడు, మీరు ఒంటరిగా అక్కడికి వెళ్లరు. దేవుడు మీతో పాటు అక్కడికి వెళ్తున్నాడు. మీరు అక్కడ ఆయన సేవకునిగా ఉన్నారు (ఎఫెసీయులకు 6:6). దేవుడు తన పరిశుద్ధాత్మ ద్వారా మిమ్మల్ని శక్తివంతం చేయడానికి, మీకు విషయాలు బోధించడానికి, మీకు విషయాలు వెల్లడించడానికి, మీ పని ప్రదేశంలో జ్ఞానం, అవగాహన, నైపుణ్యం, వెల్లడి, అంతర్దృష్టి మొదలైనవాటిని అందించడానికి మీతో ఉన్నాడు. రూపకల్పన చేయడం, సమస్యలను పరిష్కరించడం, వ్యక్తుల మధ్య విభేదాలను పరిష్కరించడం, ముందుకు వెళ్లే మార్గం కోసం వ్యూహాన్ని అభివృద్ధి చేయడం మొదలైనవాటిలో మీకు సహాయం చేయడానికి ఆయన అక్కడ ఉన్నాడు. కాబట్టి, మీ పని ప్రదేశంలో, మీరు ఆయనకు అనుగుణంగా ఉంటారా, ఆయన జ్ఞానాన్ని కోరుకొని ఆయన సృజనాత్మక సామర్థ్యాలను మీ ద్వారా బహిర్గతం చేయమని అడుగుతారా? మీ పని ప్రదేశంలో మీరు చేయవలసిన పనిని నిర్వహించడానికి దేవునితో భాగస్వామిగా, ఆయనతో కలిసి పని చేసేలా మిమ్మల్ని మీరు చూస్తారా? మీరు ఒక రైతు అయినా, లేదా పాఠశాల ఉపాధ్యాయుడు అయినా, వ్యాపారవేత్త అయినా, లేదా విక్రయదారుడు అయినా, లేదా మీరు చేస్తున్న ఏ పనిలో అయినా, దేవుడు మీతో కలిసి పని చేయాలని కోరుకుంటున్నాడు!

## ఫలవంతం, సఫలీకృతం మరియు పెరుగుదలను సాధారణ ఫలితంగా ఆశించండి

మీరు దేవునితో నిబంధనలో ఉన్నందున, దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించినట్లు ప్రకటించాడు, ఫలవంతం, సఫలీకృతం మరియు పెరుగుదలను ఆశించండి. మనము మునుపటి అధ్యాయంలో దీని గురించి చెప్పవలసిన చాలా విషయాలను చర్చించాము.

- మీ నేల (పని చేసే స్థలం) ధన్యమైనది.

- మీ చేతుల పని అంతా ఆశీర్వదించబడింది.
- దేవుడు మీకు సంపదను పొందే శక్తిని ఇస్తాడు.
- తినివేయు వాడు గద్దించబడ్డాడు, మీ శ్రమ ఫలాన్ని నాశనం చేయలేడు.

దీని అర్థం మీరు ఎప్పటికీ వైఫల్యాలు లేదా ఎదురుదెబ్బలు లేదా నిరాశలను ఎదుర్కోరని కాదు. ఈ విషయాలు జరుగుతాయి. అయినప్పటికీ, మీరు దేవునితో నిబంధనలో ఉన్నారని, దేవుడు ఇప్పటికీ మీ పక్షాన ఉన్నారని మీకు తెలుసు కాబట్టి ఈ విషయాలు ఉన్నప్పటికీ పైకి లేవడానికి మీరు విశ్వాసం మరియు ధైర్యం కలిగి ఉంటారు. పరిస్థితితో సంబంధం లేకుండా, మీరు ఇప్పటికీ విశ్వాసం మరియు ధైర్యంతో నిండి ఉన్నారు మరియు దేవుడు మిమ్మల్ని ఫలవంతమైన, సఫలీకృతమైన దారిలోకి మరియు వృద్ధిలోకి నడిపిస్తాడని మీరు ఆశిస్తూ ఉండండి. ఆయన అలా చేస్తాడు!

కష్ట సమయాల్లో, ఆయన మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటానని వాగ్దానం చేశాడు.

**కీర్తనలు 33:18,19**
**18వారి ప్రాణమును మరణమునుండి తప్పించుటకును కరవులో వారిని సజీవులనుగా కాపాడుటకును**
**19యెహోవా దృష్టి ఆయనయందు భయభక్తులుగలవారి మీదను ఆయన కృపకొరకు కనిపెట్టువారిమీదను నిలుచుచున్నది.**

**కీర్తనలు 37:18,19**
**18నిర్దోషుల చర్యలను యెహోవా గుర్తించుచున్నాడు వారి స్వాస్థ్యము సదాకాలము నిలుచును.**
**19ఆపత్కాలమందు వారు సిగ్గునొందరు కరవు దినములలో వారు తృప్తిపొందుదురు.**

## మీరు చేసే పని ఆహ్లాదకరంగా, ఆనందకరంగా ఉంటుంది

దేవుడు పని అనే విషయాన్ని మనం ఆనందించేలా రూపొందించాడు. మీరు ఏ పని కోసం రూపొందించబడ్డారో ఆ పనిలో మీరు మరింత వృద్ధి చెందేలా మిమ్మల్ని ఆ పని ప్రదేశంలోఉంచమని దేవుణ్ణి అడగండి, ఇక్కడే మీరు అభివృద్ధి చెందుతారు మరియు మీరు చేస్తున్న పనిని ఆనందిస్తారు. మీరు చేస్తున్న పనిలో అభివృద్ధి చెందుతూ ఉండండి. ఆయన విశదపరచాలనుకుంటున్న కొత్త పనులలోనికి మారడానికి, మార్పులు చేసుకోవడానికి భయపడకండి. మీ హృదయంలో

ఆయన కలుగజేసిన ఆనందాన్ని పని చేసే ప్రదేశానికి తీసుకొనివెళ్ళండి. మీరు చేసే పనిని ఆనందించండి. మీరు పని చేసే ప్రదేశంలో ఆయన మంచితనాన్ని పండుగలా జరుపుకోండి.

మీరు మీ పనిలో అసంతృప్తి, అశాంతి మొదలైనవాటిని కనుగొన్నప్పుడు, దాని గురించి దేవునితో మాట్లాడటానికి సమయాన్ని వెచ్చించండి. కొన్నిసార్లు, మనకు వైఖరి సర్దుబాటు—అంటే మన హృదయాలలో మన పని పట్ల మార్పు అవసరం కావచ్చు మరికొన్నిసార్లు, అసంతృప్తి అనేది మార్పు అవసరమని సూచించే ఒక సూచిక అయ్యే అవకాశం ఉంది. కాబట్టి దేవుని చిత్తాన్ని వెదకండి, ఆయనతో నడవండి. సంతోషకరమైన ప్రదేశంలో ఉండండి!

# నిన్ను ప్రేమించే దేవుడు నీకు తెలుసా?

దాదాపు 2000 సంవత్సరాల క్రితం, దేవుడు మనిషిగా ఈ ప్రపంచంలోకి వచ్చాడు. అతని పేరు యేసు. అతను సంపూర్ణ పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరరూపము దాల్చిన దేవుడు అయినందున, ఆయన చెప్పిన మరియు చేసిన ప్రతిదీ మనకు దేవుణ్ణి వెల్లడి చేసింది. ఆయన పలికిన మాటలు దేవుని మాటలు. ఆయన చేసిన పన ఎన్నో అద్భుతాలు చేశాడు. అతను రోగులను మరియు బాధపడతున్నవారిని స్వస్థపరిచాడు. అతను గుడ్డివారికి చూపును దయచేసాడు, చెవిటివారికి వినికిడిని ఇచ్చాడు, కుంటివారిని లేవనెత్తి నడిపించాడు మరియు అన్ని రకాల రోగాలను మరియు వ్యాధులను నయం చేశాడు. అతను కొన్ని రొట్టెలను అద్భుతంగా విస్తరింపజేసి ఆకలితో ఉన్నవారికి ఆహారంగా ఇచ్చాడు, తుఫానును శాంతింపజేసాడు మరియు అనేక ఇతర అద్భుతకార్యాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచివాడని, ప్రజలు క్షేమంగా, సంపూర్ణంగా, ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాడని మనకు తెలియజేస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలను తీర్చాలని కోరుకుంటున్నాడు.**

అలాంటప్పుడు దేవుడు మనిషిగా మారి మన ప్రపంచంలోకి అడుగు పెట్టాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనమందరం పాపం చేసి, మనలను సృష్టించిన దేవుని యెదుట అయోగ్యులుగా ఉన్నాము. పాపం వలన పరిణామాలు ఉంటాయి . పాపం అనేది దేవునికి మరియు మానవునికి మధ్య ఉన్న దాటలేని ఒక గొప్ప గోడ లాంటిది. పాపం మనల్ని దేవుని నుండి వేరు చేస్తుంది. అది మనల్ని సృష్టించిన సృష్టికర్తతో సహవాసాన్ని కలిగి ఉండకుండా అడ్డుకుంటుంది. అందుకే, మనలో చాలా మంది ఈ వెలితిని ఇతర విషయాలతో పూరించడానికి ప్రయత్నిస్తాము.

మన పాపాల యొక్క మరొక పరిణామం దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం. దేవుని న్యాయస్థానంలో, పాపానికి శిక్ష మరణం. మరణం అనేది నరకంలో దేవుని నుండి శాశ్వతంగా విడిపోవడం.

కానీ శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విముక్తి పొంది దేవునికి పునరుద్ధరింపబడవచ్చు. ***"ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము."*** **(రోమీయులకు 6:23)** అని బైబిల్ చెబుతోంది. యేసు సిలువపై మరణించి సర్వ లోక పాపాలకు పరిహారం చెల్లించాడు. మూడు రోజుల తరువాత, అతను పునరుద్ధరించి (తిరిగి లేచి), అనేకమందికి తనను తాను సజీవంగా ప్రత్యక్షపరచుకొని పరలోకానికి తిరిగి వెళ్ళాడు.

దేవుడు ప్రేమామయుడు మరియు దయగల దేవుడు. ఏ మనిషి కుడా నరకానికి చేరుకోవాలని అతను కోరుకోడు. కాబట్టి, సర్వ మానవ జాతి పాపం మరియు దాని శాశ్వత పరిణామాల నుండి విముక్తినిచ్చే ఒక మార్గాన్ని అందించడానికి ఆయన వచ్చాడు. అతను పాపులను రక్షించడానికి వచ్చాడు—నీ వంటి మరియు నా వంటి వారిని పాపం మరియు శాశ్వతమైన మరణం నుండి రక్షించడానికి వచ్చాడు.

ఈ ఉచిత పాప క్షమాపణను పొందాలంటే, మనం కేవలం ఒక్కటి మాత్రమే చేయాలని బైబిల్ చెబుతోంది—ప్రభుపైన యేసుక్రీస్తు సిలువపై చేసిన దానిని నమ్మి, అంగీకరించి, ఆయనను హృదయపూర్వకంగా విశ్వసించాలి.

**"*ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును...*" (అపొస్తలుల కార్యములు 10:43).**

**"*...యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు.*" (రోమీయులకు 10:9).**

మీరు కూడా ప్రభుపైన యేసుక్రీస్తును విశ్వసిస్తే మీ పాపాలకు క్షమాపణ మరియు పాప ప్రక్షాళనను పొందవచ్చు.

ప్రభుపైన యేసుక్రీస్తును విశ్వసించాలని మరియు సిలువపై ఆయన మీ కోసం చేసిన కార్యాన్ని మీరు విశ్వసించాలని నిర్ణయించుకోవడంలో మీకు సహాయపడటానికి ఈ క్రింది ప్రార్థన. ఈ ప్రార్థన యేసు మీ కోసం చేసిన దానికి మీ అంగీకారాన్ని తెలియజేయడానికి మరియు మీ పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందడంలో మీకు సహాయం చేస్తుంది. ఈ ప్రార్థన ఒక మార్గదర్శకం మాత్రమే. మీరు మీ స్వంత మాటలలో కూడా ప్రార్థించవచ్చు.

*యేసు ప్రభువా, సిలువపై మీరు నా కోసం ఏమి చేశారో ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. మీరు నా కోసం మరణించారు, మీరు మీ విలువైన రక్తాన్ని చిందించారు మరియు నేను క్షమించబడేలా నా పాపాలకు వెలను చెల్లించారు. నిన్ను విశ్వసించే వారు తమ పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ నాకు చెబుతోంది.*

*ఈ రోజు, నేను నిన్ను విశ్వసించాలని నిర్ణయించుకుంటున్నాను మరియు మీరు నా కోసం సిలువపై మరణించడం మరియు మృతులలో నుండి తిరిగి లేవడం వంటి వాటిని నమ్మి, అంగీకరించాలని నిర్ణయించుకుంటున్నాను. నా స్వంత మంచి పనుల ద్వారా నన్ను నేను రక్షించుకోలేనని నాకు తెలుసు,*

*అలాగే మరే వ్యక్తి నన్ను రక్షించలేడు. నేను నా పాపాలకు క్షమాపణ పొందలేను.*

*ఈ రోజు, మీరు నా కోసం మరణించారని, మీరు నా పాపాలకు వెలను చెల్లించారని, మీరు మృతులలో నుండి తిరిగి లేచారని నేను నా హృదయంలో విశ్వసిస్తున్నాను మరియు నా నోటితో ఒప్పుకుంటున్నాను, మరియు మీపై విశ్వాసం ద్వారా, నేను నా పాపాలకు క్షమాపణ మరియు ప్రక్షాళనను పొందుతున్నాను.*

*యేసయ్యా, నీకే కృతజ్ఞతలు. నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింత తెలుసుకోవటానికి మరియు నీకు నమ్మకంగా ఉండటానికి నాకు సహాయం చెయ్యి.*

*ఆమెన్.*

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

బెంగుళూరు నగరానికి ఉప్పు మరియు వెలుగుగా వుండటం, మన దేశానికి మరియు ఇతర దేశాలకు స్వరంగా వుండటం, మా ఆల్ పీపుల్స్ చర్చ్ యొక్క దర్శనం.

ఆల్ పీపుల్స్ చర్చ్ **యేసును ప్రేమించే, వాక్యాన్ని కేంద్రీకరించిన, ఆత్మతో నిండిన**, ఒక కుటుంబ చర్చి, ఒక శిక్షణా కేంద్రం, మిషన్స్ మీద దృష్టి ఉంచి ప్రపంచాన్ని చెరుకోవలనుకునే చర్చి.

- ఒక **కుటుంబ చర్చిగా**, మేము క్రీస్తు-కేంద్రీకృత సహవాసంలో ఒక సంఘంగా కలిసి పెరుగుతాము, దేవుని సంఘంగా ఒకరినొకరు ప్రేమతో సంరక్షించుకుంటూ సేవ చేసుకుంటాము.
- ఒక **శిక్షణా కేంద్రంగా**, మేము ప్రతి విశ్వాసిని విజయవంతంగా జీవించడానికి, క్రీస్తువలె పరిణతి చెందడానికి మరియు వారి జీవితం పట్ల దేవుని ఉద్దేశాలను నెరవేర్చడానికి శిక్షణ ఇస్తాము.
- **మిషన్స్ మీద దృష్టి ఉంచె** ఒక చర్చిగా, దేవుని వాక్యం మరియు పరిశుద్ధాత్మ శక్తి యొక్క అద్భుతమైన ప్రదర్శనల ద్వారా యేసు క్రీస్తు యొక్క సువార్తతో మా నగరం, దేశం మరియు ఇతర దేశాలను ఆశీర్వదించడానికి మేము అర్థవంతమైన పరిచర్య చేస్తాము.
- **ప్రపంచాన్ని చెరుకోవలనుకునే** ఒక చర్చిగా, దేవుని రాజ్యం కోసం తమ ప్రాంతాలను ప్రభావితం చేయగల దైవభక్తిగల నాయకులను మరియు పరిశుద్ధాత్మతో నిండిన చర్చిలను పెంపొందించడానికి మేము స్థానికంగా మరియు ప్రపంచవ్యాప్తంగా సేవ చేస్తాము.

APC లో, మేము దేవుని పరిశుద్ధాత్మ అభిషేకం ద్వారా సంపూర్ణ మరియు రాజీపడని దేవుని వాక్యాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాము. మంచి సంగీతం, సృజనాత్మక ప్రదర్శనలు, అద్భుతమైన విశ్వాస జ్ఞానము, సమకాలీన పరిచర్య పద్ధతులు, సరికొత్త సాంకేతికతలు మరియు ఇతర సంకేతాలు—అద్భుతాలు, సుచక క్రియలు మరియు ఆత్మ సంబంధమైన వరములతో, పరిశుద్ధాత్మ శక్తితో (1 కొరింథీయులకుయులకు 2:4,5; హెబ్రీయులకు 2:3,4) దేవుని వాక్యాన్ని ప్రకటించే దేవుడు నియమించిన విధానాన్ని ఎన్నటికీ ప్రత్యామ్నాయం చేయవని మేము నమ్ముతున్నాము. యేసే మా నేపథ్యం, దేవుని వాక్యమే మా విషయ సూచిక, పరిశుద్ధాత్మ యొక్క శక్తి మా పద్ధతి, ప్రజలే మా పిలుపు మరియు మా లక్ష్యం క్రీస్తు వంటి పరిపక్వత.

బెంగుళూరులో మా ప్రధాన స్థావరంతోపాటు, ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశంలో అనేక ఇతర చర్చిలను కలిగి ఉంది. ఆల్ పీపుల్స్ చర్చి స్థానాల యొక్క ప్రస్తుత జాబితా మరియు సంప్రదింపు సమాచారాన్ని పొందడానికి, దయచేసి మా వెబ్‌సైట్ **apcwo.org/locations**ను సందర్శించండి లేదా **contact@apcwo.org**కి ఇమెయిల్ పంపండి.

# ఉచిత ప్రచురణలు

A Church in Revival
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change
Code of Honor
Divine Favor
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Gifts of the Holy Spirit
Giving Birth to the Purposes of God
God Is a Good God
God's Word—The Miracle Seed
How to Help Your Pastor
Integrity
Interpreting Scripture
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus
The Night Seasons of Life
The Power of Commitment
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power
The Wonderful Benefits of Praying in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different
Who We Are in Christ
Women in the Workplace
Work—Its Original Design

కొత్త పుస్తకాలు క్రమం తప్పకుండా విడుదలవుతాయి. ఆల్ పీపుల్స్ చర్చ్ క్రిస్టియన్ పుస్తకాలను .PDF, ఆడియో మరియు ఇతర ఫార్మాట్లలో ఉచితంగా డౌన్‌లోడ్ చేయడానికి దయచేసి **apcwo.org/books** ని సందర్శించండి. వీటిలో చాలా పుస్తకాలు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఉచిత ఆడియో మరియు వీడియో ప్రసంగాలు, ఉపన్యాస పాఠాలు మరియు అనేక ఉచిత ఇతర వనరుల కోసం **apcwo.org/sermons** ని కూడా సందర్శించండి.

# క్రిసాలిస్ కౌన్సెలింగ్

క్రిసాలిస్ కౌన్సెలింగ్ మనుషుల జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు అధిగమించడానికి వ్యక్తిగత సలహాలను అందిస్తుంది. క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది శిక్షణ పొందిన మరియు అనుభవజ్ఞులైన క్రైస్తవ సలహాదారుల నిపుణుల బృందం.

మా సేవలు అన్ని వయసుల వారి కోసం అందించబడతాయి మరియు జీవితంలోని అనేక సవాళ్లను పరిష్కరిస్తాయి.

**యుక్తవయస్కులు**
**వ్యక్తిగత సర్దుబాట్లు**
**సంబంధాల సవాళ్లు**
**విద్యాసంబంధమైన వెనుకబాటు**
**పని సంబంధిత సమస్యలు**
**కుటుంబం / జంటలు: వివాహానికి ముందు, వైవాహిక**
**తల్లిదండ్రులు / పిల్లలు / తోబుట్టువులు / తోటివారు**
**ప్రవర్తన రుగ్మతలు**
**వ్యక్తిత్వ లోపాలు**
**మానసిక / భావోద్వేగ సమస్యలు**
**ఒత్తిడి / ట్రామా**
**ఆల్కహాల్ / మత్తుపదార్థాల దుర్వినియోగం**
**ఆధ్యాత్మిక సమస్యలు**
**జీవిత శిక్షణ**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ సేవలకు రుసుములు సరసమైనవి మరియు అందుబాటులో ఉంటాయి.

మా శిక్షణ పొందిన సలహాదారుల బృందంలో ఒకరితో అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేయడానికి:

**వెబ్‌సైట్**: **chrysalislife.org**
**ఫోన్:** +91-80-25452617 or toll-free (భారతదేశంలో) 1-800-300-00998
**ఇమెయిల్**: **counselor@chrysalislife.org**

క్రిసాలిస్ కౌన్సెలింగ్ అనేది ఆల్ పీపుల్స్ చర్చి & వరల్డ్ ఔట్రీచ్ యొక్క పరిచర్య.

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చి దాని స్థానిక చర్చి స్వంత సరిహద్దులను దాటి భారతదేశం అంతటా పరిచర్య చేస్తోంది, ప్రత్యేకించి ఉత్తర భారతదేశం. (అ) నాయకులను బలపరచడం, (ఆ) యువకులను పరిచర్యకు శిక్షణ చేయడం మరియు (ఇ) క్రీస్తు శరీరాన్ని నిర్మించడంపై ప్రత్యేక దృష్టి ఉంచుతుంది. యువకుల కోసం అనేక శిక్షణా సదస్సులు మరియు 'క్రైస్తవ నాయకుల సదస్సు' ఏడాది పొడవునా జరుగుతాయి. అదనంగా, వాక్యం మరియు పరిశుద్ధాత్మలో విశ్వాసులను శిక్షణ చేసే ఉద్దేశ్యంతో అనేక వేల ప్రచురణల కాపీలు ఇంగ్లీష్ మరియు ఇతర భారతీయ భాషలలో ఉచితంగా పంపిణీ చేయబడతాయి.

ఒక పర్యాయ బహుమతి లేదా నెలవారీ ఆర్థిక బహుమతిని పంపడం ద్వారా ఆర్థికంగా మాతో భాగస్వామిగా ఉండటానికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశం అంతటా ఈ పనిలో మాకు సహాయం చేయడానికి మీరు పంపగల మొత్తం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

"ఆల్ పీపుల్స్ చర్చి"కి చెల్లించాల్సిన చెక్కు / బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా మీరు మీ బహుమతిని మా కార్యాలయ చిరునామాకు పంపవచ్చు. లేదంటే, మీరు మా బ్యాంక్ ఖాతా వివరాలను ఉపయోగించి బ్యాంక్ బదిలీ ద్వారా నేరుగా మీ సహకారాన్ని చెల్లించవచ్చు.

**Account Name:** All Peoples Church
**Account Number:** 50200068829058
**IFSC Code:** HDFC0004367
**Bank:** HDFC Bank, 7M/308 80 Ft Rd, HRBR Layout, Kalyan Nagar, Bengaluru - 560043, Karnataka.

**దయచేసి గమనించండి:** ఆల్ పీపుల్స్ చర్చి భారతదేశం ఆధారిత బ్యాంక్ ఖాతా నుండి మాత్రమే బ్యాంక్ విరాళాలను ఆమోదించగలదు. మీ సహకారాన్ని అందించేటప్పుడు, కావాలనుకుంటే, మీరు మీ సహకారాన్ని ఉపయోగించాలనుకుంటున్న నిర్దిష్ట అన్ని పీపుల్స్ చర్చి శాఖను సూచించవచ్చు. అదనపు వివరాల కోసం, దయచేసి **apcwo.org/give** ని సందర్శించండి.

అలాగే, దయచేసి మీకు వీలైనప్పుడల్లా మా కోసం మరియు మా పరిచర్య కోసం ప్రార్థించండి.


**ధన్యవాదాలు, దేవుడు మిమ్మును దీవించుగాక!**

DOWNLOAD THE FREE APP!

*Search for*
"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play







*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

# निःशुल्क ऐप डाउनलोड करें:

**ऐप स्टोर या प्ले स्टोर में खोजें**
**“ऑल पीपुल्स चर्च (APCWO)”/**
**All Peoples Church Hindi**

Available on the App Store

ANDROID APP ON Google Play




*विश्वास को मजबूत करने और सुसमाचार साझा करने के लिए विभिन्न विषयों पर आधारित वचनों के टूलकिट।*
*उपदेशों, टीवी कार्यक्रमों, पुस्तकों, संगीत और बहुत कुछ से भरे संसाधन।*
*अगर आपको यह पसंद आए, तो*
***दूसरों को भी इसके बारे में बताएं!***

# ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కళాశాల

**apcbiblecollege.org**

భారతదేశంలోని బెంగుళూరులోని ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజ్ మరియు మినిస్ట్రీ ట్రైనింగ్ సెంటర్, పరిశుద్ధాత్మతో నిండిన, అభిషేకించబడిన, ప్రయోగాత్మక శిక్షణ మరియు పరిచర్య కోసం పరిశుద్ధాత్మ యొక్క మానవాతీతమైన శక్తితో పాటు సిద్ధాంతపరమైన మరియు మేధోపరమైన దేవుని వాక్యంలో ఉత్తమ అధ్యయనాన్ని అందిస్తుంది. దైవిక స్వభావాన్ని, దేవుని వాక్యంలో లోతైన మూలాలను మరియు సంకేతాలు, అద్భుతాలు మరియు అద్భుతాల యొక్క శక్తివంతమైన ప్రదర్శనలను నొక్కిచెప్పే పరిచర్య కోసం ప్రభువుతో సన్నిహిత సంబంధం ద్వార ఒక వ్యక్తిని అభివృద్ధి చేయాలన్నది మా విశ్వాసం.

ఆల్ పీపుల్స్ చర్చ్ బైబిల్ కాలేజీ (APC-BC)లో, మంచి బోధనతో పాటు, మేము ప్రదర్శనలో దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం మరియు ఉనికిని మరియు దేవుని మానవాతీతమైన పనిని నొక్కిచెబుతున్నాము. అనేకమంది యువకులు మరియు మహిళలు వారి జీవితాలపై దేవుని పిలుపును నెరవేర్చడానికి శిక్షణ పొందారు మరియు పంపబడ్డారు.

మేము మూడు కార్యక్రమాలను(ప్రోగ్రామ్‌లను) అందిస్తున్నాము.

- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో ఒక-సంవత్సరం సర్టిఫికేట్ (C.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో రెండు సంవత్సరాల డిప్లొమా (Dip.Th.)
- థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్ (B.Th.)

తరగతులు ప్రతి వారం, **సోమవారం నుండి శుక్రవారం వరకు, భారత కాలమానం ప్రకారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి (UTC+5:30).** మేము మూడు అభ్యాస ఎంపికలను అందిస్తున్నాము.

- **క్యాంపస్‌లో**: క్యాంపస్‌లో వ్యక్తిగత తరగతులకు హాజరవుతారు.
- **ఆన్‌లైన్**: ఆన్‌లైన్‌లో ప్రత్యక్ష ఉపన్యాసాలకు హాజరవ్వండి.
- **ఇ-లెర్నింగ్**: **apcbiblecollege.org/elearn** ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీయ-గమన(మీకు వీలైనప్పుడు) అభ్యాసం పొందవచ్చు.థియాలజీ మరియు క్రిస్టియన్ మినిస్ట్రీలో మూడు సంవత్సరాల బ్యాచిలర్స్

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి మరియు కళాశాల, పాఠ్యాంశాలు, అర్హత ప్రమాణాలు, ట్యూషన్ ఖర్చుల గురించి మరింత సమాచారం కోసం మరియు దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేయడానికి, దయచేసి **apcbiblecollege.org**ని సందర్శించండి.

పతనం పని స్థలంపై ప్రభావం చూపింది. పనిస్థలం శపించబడినది. ఫలాలను ఆస్వాదించడానికి చెమటోడ్చి, శ్రమపడి, కష్టపడాల్సి ఉంటుంది. మరియు ఇది ఒక వ్యక్తి జీవితాంతం కొనసాగుతుంది.

విశ్వాసులుగా, మనం పతనమైన ప్రపంచంలో జీవిస్తున్నప్పటికీ దేవునితో నిబంధనలో ఉన్న మనం విమోచించబడిన ప్రజలమై యున్నాము. కాబట్టి, ఈ ప్రపంచంలో ఉన్న చెడును మనం ఎదుర్కొంటాము అనేది నిజం. ఏదేమైనప్పటికీ, ఎవరి జీవితాలలో అయితే సిలువ శక్తి పని చేస్తుందో వారు ప్రభువుచేత విమోచించబడిన వారిగా—కొత్త నిబంధన ప్రజలుగా జీవించడానికి మనము ఇక్కడ ఉన్నాము. కాబట్టి, ప్రతిరోజు, మనం మన పని చేసే స్థలంలోకి వెళ్లినప్పుడు, మన పనిని, మన పని స్థలాన్ని మరియు మన పని జీవితాన్ని ప్రభావితం చేసే సిలువ యొక్క విమోచన శక్తిని మనం తప్పనిసరిగా విశ్వసించాలి. సిలువ కారణంగా, పని చేసే స్థలంలో దేవుని అసలు ఉద్దేశాన్ని మనం తిరిగి పొందవచ్చు.

**All Peoples Church & World Outreach**
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org